# రంజాన్ తోఫా పంపిణీతో ముస్లిం సోదరులకు అండగా అఖిల రాజ్ పౌండేషన్

**మహాన్ న్యూస్, దుబ్బాక, మార్చి 18:** దుబ్బాక మండల పరిధిలోని పెద్ద చికోడ్ గ్రామంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని బుధవారం 'రంజాన్ తోఫా' పంపిణీ కార్యక్రమాన్ని అఖిల రాజ్ పౌండేషన్ వ్యవస్థాపకులు కూకట్పల్లి ఎస్ఐ తౌడా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నిరుపేద ముస్లిం సోదర, సోదరీమణులకు అండగా 70 ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు, 20 మంది వితంతువులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎస్ఐ తౌడా సత్యనారాయణ మాట్లాడుతూ, రంజాన్ పండుగ ఆత్మీయత, సహకారం, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సహాయం చేయడమే తమ బాధ్యత అని తెలిపారు. ఈటువంటి కార్యక్రమాలతో సామాజిక సామరస్యం మరింత బలపడుతుందని అందరూ



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమిరె నరేష్ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, పోతారం గ్రామ సర్పంచ్ రేణుక మల్లేశం, అఖిల రాజ్ పౌండేషన్ సభ్యులు ఇనుప



రవి,బిట్ల భాస్కర్, కంకణాల చంద్రం,వనం పోశయ్య, బండ నర్సింలు, ఇనుప రాజనర్సు, చంద్రం, పోశయ్య గ్రామస్తులు, ముస్లిం సమాజ నాయకులు మొత్తం 100 మంది ముఖ్య వ్యక్తులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఉద్దండులు కలిసిన శుభవేళ ఒకరేమో భారతీయ జనతా పార్టీ ఇంకొకరేమో కాంగ్రెస్ పార్టీ

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 18** భారతదేశ సింహాలు ఒకరేమో భారతీయ జనతా పార్టీకి చెందినవారు అత నే అటల్ బిహారీ వాజ్పేయి గారు మరి ఇంకొకరు పాములపర్తి వెంకట నరసింహారావు గారు వారిని పివి నరసింహారావు అని కూడా పిలుస్తారు వీళ్లిద్దరు కూడా స్వర్గీయులు వీరిద్దరు కూడా భారతదేశానికి విదేశాంగ శాఖ మంత్రులుగా మరియు ప్రధాన మంత్రులుగా పదవులు చేపట్టి ఆ పదవులకే వెన్నె తెచ్చి ప్రపంచ దేశాలు చుట్టుముట్టిన ఇద్దరు ఉద్దండులు పార్టీలు వేరైనా పదవులు ఒక్కటే అని మన భారతదేశాన్ని ప్రపంచస్థాయిలో ఒక వెలుగు వెలిగించిన వీరిద్దరూ మహానుభావులు మరి వీరిద్దరు కూడా బహుభాషా కోవిదులు వీరిద్దరికి 18 భాషలు అవలీలలుగా మాట్లాడేవారు ఆర్థిక సంస్కర్తలు భారతదేశాన్ని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లి భారతదేశానికి వన్నెతెచ్చిన ముద్దుబిడ్డలు ఒకరేమో ఉత్తర ప్రదేశ్ లోని గ్వాలియర్ కు చెందిన గౌరవ అటల్ బిహారీ వాజ్పేయి గారు ఇంకొకరు మా తెలంగాణ ముద్దుబిడ్డ మా కరీంనగర్ జిల్లా బిడ్డ వంగర గ్రామవాసి వంగరకు చెందిన వ్యక్తిగా ఒక శక్తిగా మా తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చిన ముద్దుబిడ్డ పీవీ గారు అలాగే ఉత్తరప్రదేశ్ ముద్దుబిడ్డ గ్వాలియర్ వాసి వారు కూడా భారతదేశాన్ని సువర్ణ అక్షరములతో లిఖించబడిన దేశంగా ప్రపంచ దేశాలలో పేరు ప్రఖ్యాతలు తెచ్చిన మీరిద్దరు కూడా ఏ లోకంలో ఉన్న మీలాంటి వ్యక్తులు మీలాంటి శక్తులు మీలాంటి పులులు భారతదేశంలో మళ్లీ పుట్టాలని కోరుకుంటూ మీలాంటి పులులు భారతదేశానికి అవసరం ఎందుకనగా మీరు చేసిన కృషి వలన మీరు చేసిన అభివృద్ధి వలన భారతదేశంలో అట్టడుగు వర్గాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు అందరు కూడా మీరు తెచ్చిన స్కీములు మీరు తెచ్చిన అభివృద్ధి ఫలాలు మారుమూల గ్రామానికి అందుతున్నావి అలాగే అటల్ బిహారీ వాజ్పేయి గారి నామస్మరణముతో వారి యొక్క పేరుతో భారత దేశంలో ఏ మూలకు పోయినా వారి యొక్క పేరుతో వారి యొక్క స్కీములు ఇప్పటికి కూడా భారతదేశంలో ఉన్నటువంటి జాతీయ అంతర్జాతీయ రోడ్లు గాని సిసి రోడ్లు గాని మరియు వీధిలైట్లు గాని ఇవన్నీ కూడా స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి గారి నామస్మరణతో వారి యొక్క పేరుతో ఇప్పటికి కూడా భారతదేశం వెలుగుతుందని చెప్పడానికి మారుమూల గ్రామాలలో కూడా సిసి రోడ్లు కానీ మరుగుదొడ్లు గాని వీధిలైట్లు గాని ఇవన్నీ కూడా వాజ్పేయి గారి పేరున ఉన్నటువంటి స్కీములని నాకు తెలుసు మీరు ఈ లోకంలో లేకున్నా మీ ఇద్దరు చేసిన అభివృద్ధి పనులను మీరు చేసిన అభివృద్ధి ఫలాలను నేటి సమాజం నేటి యువతీ యువకులు నేటి విద్యార్థిని విద్యార్థులు అందరికీ కూడా అందుతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నాను హర్షిస్తున్నాను గర్విస్తున్నాను ఆనందం వ్యక్తపరుస్తా ఉన్నాను మీరిద్దరూ ఏ లోకంలో ఉన్న మీ ఇద్దరికీ పాదాభివందనాలు తెలియజేస్తూ ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం నియోజకవర్గ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు,



కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, కే ఎన్ ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, మనోహర్ అను నాలుగు పదాలు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్ గారు

# అందె గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలు ప్రారంభం చేసిన గ్రామ సర్పంచ్

**మహాన్ న్యూస్, దుబ్బాక మర్చి 18:** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలను ప్రారంభించారు. మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని గ్రామ సర్పంచి కదారి యాదగిరి పేర్కొన్నారు. గ్రామంలోని ఏడవ వార్డు,ఐదవ వార్డు లో ఎంతో కాలంగా అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ ప్రాంతంలో రోడ్డు లేకపోవడంతో వర్షాకాలంలో బురదమయమై, నిత్యం రాకపోకలకు స్థానికులు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. నడవలేని పరిస్థితి ఉన్న ఈ మార్గంలో సీసీ రోడ్డు నిర్మించాలని గత కొంతకాలంగా స్థానికులు కోరుతున్నారు. ప్రజల సమస్యను గుర్తించిన సర్పంచ్ కదారి యాదగిరి, ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లగా , సంబంధిత అధికారులతో మాట్లాడి, పది లక్షల రూపాయలు నరేగా నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపారు. దీంతో పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు, పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామం లో ప్రతి వీధి, ప్రతి కాలనీ అభివృద్ధి చెందాలనే సంకల్పంతో తాము పని చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాలకు పెద్దపీట వేస్తామన్నారు. పనుల్లో నాణ్యత పాటించి, నిర్ణీత సమయంలోగా రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని, అన్నారు . ఈ



కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ యాదగిరి, ఉపసర్పంచ్ మాట్లా పర్శరాములు, బీజేపీ రాష్ట్ర నాయకులు సుకూరి లింగం, వార్డ్ మెంబర్లు పుష్ప, రాజేందర్, స్వప్న, రంజిత్ కుమార్, కుమార్, భైరయ్య, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీర్ గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బోస్లె నారాయణరావు పాటిల్

మహన్ న్యూస్ మార్చ్ 18 నిర్మల్ జిల్లా. ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీర్ గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులను బుధవారం నాడు ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే బోస్లె నారాయణరావు పాటిల్ పరామర్శించారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే బోస్లె నారాయణరావు పాటిల్ మాట్లాడుతూ. గోవింద్ నాయక్ ప్రజానాయకుడని అన్నారు. ఖానాపూర్ యోజకవర్గానికి మూడు సార్లు ఎమ్మెల్యేగా సేవలందించి ప్రజల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా



ఆయన చురుకైన పాత్ర పోషించారని గుర్తుచేశారు. కుటుంబ సభ్యులకు పరామర్శించిన వారిలో మాజీ ఎంపిపి భోజరాం పాటిల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే. మాజీ ఎంపీపీ రామ్ చందర్. చంద్రకాంత్. యువ నాయకుడు పురం శెట్టి రవి.పలు నాయకులు పాల్గొన్నారు

## నవోదయ లో ర్యాంక్ సాధించిన వాసవి స్కూల్ విద్యార్థి




**మహాన్ న్యూస్, శ్రీనివాస్, ముధోల్ నియోజకవర్గం, 18 మార్చి** నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరు లోని వాసవి స్కూల్ లో చదువుతున్న అవధుత్వార్ గణేష్ నిన్న విడుదల అయిన నవోదయ పరీక్ష ఫలితాలలో 100 మార్కులకు గాను 94 మార్కులతో 71 ర్యాంక్ సాధించినందుకుగాను ఈ రోజు వాసవి పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం గణేష్ ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ నరసయ్య మరియు ప్రిసిపాల్ లక్ష్మణ్ మాట్లాడుతూ కష్టపడి చదువుకుంటే ఇలాంటి ఫలితాలు మరెన్నో సాధించవచ్చుయని గణేష్ ను కొనియాడారు.ఇలాంటి ఫలితాలు ముందు ముందు కూడా మా స్కూల్ ద్వారా పిల్లలకు వచ్చేలా మా ఉపాధ్యాయులు పని చేస్తారని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సుధీర్,మమత, పుష్పశ్రీ ,అఖిల, పూజ ,దివ్య, సమీన, నీరజ,నవనీత, రూప నక్షత్ర,ప్రియాంక పాల్గొనారు.

## స్కైట్ అన్ ఫంక్షన్ హాల్ ఇఫ్తార్ విందులలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.

**మ హన్ న్యూస్ మార్చి 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని రంగారెడ్డి నగర్ డివిజన్ లో గల గాంధీ నగర్ స్కై టన్ ఫంక్షన్ హాల్ లో మహమ్మద్ షాకీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ వేడుకల్లో భాగంగా ఈరోజు మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గాడు మాట్లాడుతూ ఇఫ్తార్ అనేది కేవలం ఉపవాస విరమణ మాత్రమే కాదని మతసామరస్యం, ఐక్యత సోదర భావానికి చిహ్నం అని, సమాజంలో అందరూ కలిసి మెలసి ఉండాలని కోరారు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వము ముస్లిం మైనార్టీల సంక్షేమానికి అభివృద్ధికి కట్టుబడి ఉందని మైనార్టీ వర్గాలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరము మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేసి ఉపవాస దీక్ష విరమణల్లో పాల్గొన్నారు. ఈ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మహమ్మద్ షాకిర్ను శ్రీశైలం గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.




## రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ ముశిని వెంకటేశ్వర్లు తో కర్నాటి మనోహర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 18** మా పద్మశాలి ముద్దుబిడ్డ దేవరకొండ వాస్తవ్యులు అంచలంచలుగా ఎదుగుతూ హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ గా పదవీ విరమణ పొందిన మా ముద్దుబిడ్డ ముసిని వెంకటేశ్వర్లు గారు మహేశ్వరం రావడం మరియు మా యొక్క కళా కాంప్లెక్స్లో నన్ను కలవడం సంతోషం ఎందుకనగా రాష్ట్ర ప్రభుత్వంలో ఎన్నో అవార్డులు రివార్డులు పొంది ఒక మంచి ప్రభుత్వ ఉద్యోగిగా మంచి పేరు ప్రతిష్టలు పొంది పదవీ విరమణ చేసిన మా పద్మశాలి బిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ అందరికి చేయూతనిస్తూ మరియు ప్రస్తుతం వారు పదవీ విరమణ పొందిన తర్వాత కూడా వివిధ స్వచ్ఛంద సంస్థలలో మరియు మా యొక్క పద్మశాలి సమాజంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటూ ఇటు పద్మశాలి సమాజానికి అటు స్వచ్ఛంద సంస్థలకు ఎనలేని సేవలు అందిస్తూ ఈ వయసులో కూడా అందరిని పలకరిస్తూ చిరునవ్వులు చిందిస్తూ అందరికి సహాయ సహకారాలు అందిస్తున్న నా పద్మశాలి ముద్దుబిడ్డ నాకు అత్యంత సన్నిహితులు అలుపెరుగని యోధుడు అందరికీ తలలో నాలుకగా వ్యవహరిస్తూ మంచి పేరు ప్రతిష్టలు పొందిన నా జాతి బిడ్డకు అభినందనలు శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేస్తూ మీ సోదరుడు కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు, కష్టాలు ఎక్కడో కన్నీళ్లు ఎక్కడో కర్నాటి అక్కడ, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, కె ఎమ్ ఆర్ అంటేనే కర్నాటి మనోహర్, మనోహర్ అను నాలుగు పదాలు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

## ముధోల్ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు 6 కోట్ల నిధులు మంజూరు.



మహన్ న్యూస్ మార్చ్18. నిర్మల్ జిల్లా. ముదోల్ నియోజకవర్గం లో పలు గ్రామాల లో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాల కోసం ఆరు కోట్లు నిధులు మంజూరు అయినట్లు ముదోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి తెలిపారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ముధోల్ నియోజకవర్గం పలు గ్రామాల అభివృద్ధి కోసం 6 కోట్లు నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు ముధోల్ నియోజకవర్గం ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి

# భగత్ సింగ్ నగర్ పెంచల్ రెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన కొలను హనుమంత రెడ్డి కాంగ్రెస్.

**మహాన్ న్యూస్ మార్చ్ 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ వ్యవస్థాపకులు స్వర్గీయ కీర్తిశేషులు యాలమూరి పెంచల్ రెడ్డి 29వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కుత్బుల్లాపూర్ యోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ కొలను హనుమంత రెడ్డి.. అనంతరము కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ పెంచల్ రెడ్డి సమాజ సేవలో అంకితభావంతో పనిచేసిన మహానీయుడని హనుమంత రెడ్డి కొనియాడారు. భగత్ సింగ్ నగర్ బస్తీ అభివృద్ధి కి ఆయన చేసిన కృషి మరువలేనిదని, ప్రజా సమస్యలు, తమ సమస్యలుగా భావించి పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. అదేవిధంగా నిజాంపేట( కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) రెండవ వార్డ్ మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్ కాలు ప్రాక్చరై అయినది ఈ సందర్భంగా హనుమంత రెడ్డి వారి నివాసానికి వెళ్లి ఈరోజు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ కే యం గౌరీష్, కృష్ణ గౌడ్, రషీద్, మైసి గారి శ్రీనివాస్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి,



స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్గం మేయర్ గా ఎన్నికైన ప్రీతీ శంకర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన కర్నాటి మనోహర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మార్చ్ 18** కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాం నగరపాలక సంస్థ మేయర్ గా ఎన్నికైనటువంటి మా జాతి బిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ శ్రీమతి ప్రీతి కంకర్ గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కర్నాటి మనోహర్ తెలంగాణ పద్మశాలి సంఘం వైస్ చైర్పర్సన్ మరియు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం, మరియు కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాం నగర పాలక సంస్థకు మేయర్ గా ఎన్నికైనటువంటి మా జాతి బిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ మా సామాజిక వర్గానికి చెందినటువంటి మీరు ఒక మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసి పదవి పొందిన సందర్భంగా మేమెంతో ఆనందిస్తూ అభినందిస్తున్నాము ఎందుకనగా మా కమ్యూనిటీ నుండి ఒక మహిళ నాయకురాలు ఒక యువ మహిళా నాయకురాలు మేయర్ గా ఎన్నికైనందుకు మీకు మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు మరిన్ని ఉన్నత పదవులు పొంది ఒక ఎమ్మెల్యేగా ఒక ఎమ్మెల్సీగా ఒక ఎంపీగా ఒక రాజ్యసభ సభ్యురాలుగా ఎన్నికై మీరు ప్రజలకు మంచి సేవలు అందించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి మీరు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అట్టడుగు వర్గాలకు ఆదివాసీలకు అందరికి కూడా మీ యొక్క నగరపాలక సంస్థకు భారతీయ జనతా పార్టీ తరపున మీరు మేయర్గా ఎన్నికైనందుకు మీకు భారతీయ జనతా పార్టీలో బంగారు భవిష్యత్తు ఉంటుందని ఉండాలని కోరుకుంటూ మీ కర్నాటి మీ నగరపాలక సంస్థ నుండి 24/7 సేవలందించి మన చేనేత జాతికి మన నేత జాతికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకుంటూ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు మహేశ్వరం నియోజకవర్గం ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్, కన్నీళ్లు ఎక్కడో కష్టాలు ఎక్కడో కర్నాటి అక్కడ, కేఎంఆర్ అంటేనే కర్నాటి మనోహర్, ఏటీఎం అంటేనే ఎనీ టైం మనోహర్, మనోహర్ అను నాలుగు పదాలు, మన్కో హర్ కర్నే వాలా హోతా హై మనోహర్ దట్ ఇస్ కర్నాటి థిస్ ఇస్ మనోహర్

## మాజీ నక్సలైట్ల సంక్షేమ సంఘం

మార్చ్ 18, భుదవారం బాగ్ లింగంపల్లి, హైదరాబాద్

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక. ప్రతినిధి.** గౌరవ అధ్యక్షులు శ్రీ బోరన్నగారి సుభాష్ చంద్రబోస్ బీసీ రాజ్యాధికార సమితిలో చేరిక సమితికి కొత్త శక్తి "గడీలు కూల్చింది మీరే ఇప్పుడు అట్టడుగు వర్గాలను అధికారంలోకి తీసుకురావాల్సింది మీరే!" సమ సమాజ స్థాపనకు స్వతంత్ర పార్టీ అవసరం.. "కలిసి రండి పార్టీని నెలకొల్పుదాం. అట్టడుగు వర్గాలను అధికారంలోకి తెద్దాం!" లొంగి పోయిన నక్సలైట్లకు బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పిలుపు.. తెలంగాణ నేలపై దొరల గడీలు కూలిపడటానికి నక్సల్బరీ ఉద్యమ యోధులు చేసిన త్యాగాలు పునాది అయ్యాయని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ గుర్తుచేశారు. ఆ త్యాగఫలాన్ని నేడు సాయుధ మార్గంలో కాకుండా ఓటు శక్తితో, సంఘటన బలంతో, రాజకీయ ప్రాతినిధ్యంతో సాధికారతగా మలచుకోవాల్సిన చారిత్రాత్మక సందర్భం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. భుదవారం మాజీ నక్సలైట్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ బోరన్నగారి సుభాష్ చంద్రబోస్ బాగ్ లింగంపల్లి లోని బీసీ రాజ్యాధికార సమితి కేంద్ర కార్యాలయానికి విచ్చేసి తన ప్రాథమిక సభ్యత్వాన్ని స్వీకరించారు.. సుభాష్ చంద్రబోస్ గారి చేరికతో సమితికి కొత్త శక్తి చేకూరిందని దాసు సురేశ్ పేర్కొన్నారు.. మావోయిస్ట్ సోదరులు బుల్లెట్ వదిలి బ్యాలెట్ బాట పట్టడం శుభ పరిణామమని కొనియాడారు. అడవిని వీడి అన్నలు అసెంబ్లీ వైపు నడవాల్సిన సందర్భం నేడు ఆసన్నమైందని పేర్కొన్నారు . సమసమాజం కోసం మావోయిస్టులు చేసిన త్యాగాలు అమూల్యమైనవనీ అందుచేతనే తెలంగాణలో దొరల గడీలు గల్లంతయ్యాయన్నారు..మావోయిస్టుల మూల సిద్ధాంతమైన సమసమాజ స్థాపన అనే ఆదర్శం నేటికీ సజీవంగా ఉందని, దానిని నెరవేర్చే సరైన మార్గం ప్రజాస్వామ్య రాజకీయ వేదికే నని దాసు సురేశ్ పేర్కొన్నారు. అందుకోసం ఒక స్వతంత్ర రాజకీయ పార్టీ నిర్మాణం అనివార్యమన్నారు.., మావోయిస్టులు కలిసి వస్తే సామాజిక న్యాయం కోసం స్వతంత్ర పార్టీని నెలకొల్పడానికి తాము సిద్ధమన్నారు.. బోరన్నగారి సుభాష్ చంద్రబోస్ సమితిలో చేరిక : ఈ చారిత్రాత్మక సందర్భంలో మాజీ నక్సలైట్ల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీ బోరన్నగారి సుభాష్ చంద్రబోస్ బీసీ రాజ్యాధికార సమితి ప్రాథమిక సభ్యత్వాన్ని



స్వీకరించారు. దాసు సురేష్ స్వయంగా సభ్యత్వ పత్రాన్ని అందజేసి సమితిలోకి ఆహ్వానించారు. దశాబ్దాల అనుభవం, అలుపెరుగని పోరాట స్ఫూర్తి కలిగిన సుభాష్ చంద్రబోస్ వంటి నాయకుల చేరిక సమితికి మరింత బలాన్ని, విశ్వసనీయతను ేకూరుస్తుందని దాసు సురేష్ హర్షం వ్యక్తం చేశారు. సభ్యత్వ స్వీకరణ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ ప్రసంగం :: సభ్యత్వం స్వీకరించిన సందర్భంగా మాట్లాడిన శ్రీ బోరన్నగారి సుభాష్ చంద్రబోస్ గత రెండు దశాబ్దాలుగా బీసీల విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ హక్కుల కోసం అవిరామంగా పోరాడుతున్న దాసు సురేష్ నాయకత్వాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. నాడు తెల్లదొరలు వెళ్లిపోయినా స్వతంత్ర భారతంలో కూడా కొద్ది కులాలే అధికారాన్ని కబ్జా చేసుకుని కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలు కట్టింది బీసీలే, పార్లమెంటు నిర్మించింది బీసీలే అయినప్పటికీ ఆ భవనాల్లో బీసీలకు సముచిత స్థానం లేకపోవడం శోచనీయమని అన్నారు. ఈ అన్యాయాన్ని అంతం చేయడానికి దాసు సురేష్ నాయకత్వంలో ఐక్యంగా నిలబడటమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఇంటి నుండి కనీసం ఒక పూర్తి కాల కార్యకర్త ఉద్యమంలో చేరాలని , ప్రతి కుటుంబం ఆర్థికంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రాజ్ గోండ్ సేవ సమితి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**మహన్ న్యూస్ మార్చ్ 18 ఆదిలాబాద్ జిల్లా.** ఇచ్చోడ మండల కేంద్రంలోని జామ మస్జీద్ లో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ఎంపీ. మాజీ ఎమ్మెల్లే. రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు బుధవారం నాడు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ఎంపీ సోయం బాపూరావు మాట్లాడుతూ. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ఉంటారని అన్నారు. ముస్లిం ఇఫ్తార్ విందు ఈ కార్యక్రమం లో ఉర్దూ అకాడమీ చేర్మెన్ తహర్ బిన్ హంధన్ . డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్. కాంగ్రెస్ పార్టీ బోథ్ అసెంబ్లీ ఇంచార్జ ఆడే గజేందర్. మాజీ డిసి



సిబి చేర్మెన్ అడ్డి భోజ రెడ్డి . మాజీ డిడిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ . ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జలై జాకు . నారాయణ్ రెడ్డి. ముస్తఫా. జహీద్ . రాజు యాదవ్ మహేందర్ నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ముంచుకొస్తున్న ఏఐ సంక్షోభం

-మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నానని, కానీ వారు నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఆక్షేపించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చపై ఆయన అసెంబ్లీలో సమాధానమిచ్చారు. విపక్ష నేత సమయం, సందర్భం లేకుండా నచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి, అధికారం పోకేసినా అదే అహంకారంతో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. నూతన గవర్నర్‌ను కలవడానికి ప్రతిపక్ష నేత కేసీఆర్ వస్తారనుకున్నామని, రాకపోగా సభ సాంప్రదాయాలను గౌరవించకపోడం తెలంగాణ సంస్కృతికి పూర్తి విరుద్ధం అని అసహనం వ్యక్తం చేశారు. ఏఐ ద్వారా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి పరిష్కారంగా విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టామని తెలిపారు.

## పేద ప్రజలకు ఇళ్లు ఇవ్వడమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల కేటాయింపుల్లో అవకవతవకలు జరుగుతున్నాయని కలెక్టరేట్ల ముందు అర్హులు ధర్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దీనికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమాధానమిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్నికల హామీ కాదని, ప్రజా పాలనలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 3,24,593 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. "ఈ మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇళ్లు నిర్మాణం పూర్తి కానున్నాయి. జూన్?, జులై నాటిని ఏవైతే మొదటి విడత ఇచ్చిన మూడు లక్షల ఇళ్లు ఉన్నాయో వాటిలో మెజార్టీ ఇళ్లు పూర్తి కాబోతున్నాయి. వందకి వంద శాతం ఎన్నికల ప్రామిస్?లు కావని, ఇది ప్రజా ప్రభుత్వం ప్రామీసులు. తప్పకుండా పట్టణ ప్రాంతంలో రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి వార్డులో అర్హులైన పేద వాళ్లకి తప్పకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతాం" – పొంగులేటి శ్రీనివాస రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి ప్రస్తుతం ప్రింట్ మీడియాను చదివేవారు, ఎలక్ట్రానిక్ మీడియాను చూసే వాళ్లు చాలా తగ్గిపోయారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పేర్కొన్నారు. ప్రజలు ప్రత్యామ్నాయంగా డిజిటల్ మీడియా వైపు వెళుతున్నారు అని అన్నారు. ఆ దిశగా ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా? అని ఆయన ప్రశ్నించారు. వచ్చే రెండు, మూడు నెలల్లో డిజిటల్ మీడియా పాలసీని తీసుకు రానున్నామని పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య....

**మహాన్ న్యూస్,దుబ్బాక, మర్చి 18:** చేతికి అంది వచ్చిన పంట నీరు లేక ఎండిపోవడంతో, చేసిన అప్పులు తీర్చలేక జీవితం మీద విరక్తి చెందిన రైతు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దుబ్బాక మండలం రగోతంపల్లి గ్రామంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం...... గ్రామానికి చెందిన రెడ్డి మోహన్ రెడ్డి (40) భార్యా, పిల్లలతో జీవనం కొనసాగిస్తూ, తనకున్న వ్యవసాయ భూమిలో వరిని సాగు చేస్తున్నాడు. ఇటీవల వేసిన వరి పంట సాగుకు నీరు లేకపోవడంతో, అప్పులు చేసి, రెండు బోర్లు వేసినా నీరు రాలేదు. ఫలితంగా ఒకవైపు పంట ఒడిపోవడంతో పాటు చేసిన అప్పులు పెరిగిపోయాయి.దీంతో తీవ్ర మనోవేదనకు గురై బుధవారం ఉదయం మోహన్ రెడ్డి తన పొలం ఒడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని, పంచనామా నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం దుబ్బాక వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి రంగారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దుబ్బాక ఎస్సై తెలిపారు.




## సిపిఐ పార్టీలో చేరిన 20 మంది దుండిగల్ గ్రామస్తులు.



**మహా న్యూస్ మార్చి 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని దుండిగల్ మండలం, దుండిగల్ గ్రామస్తులు సుమారు 20 మంది ఈరోజు సిపిఐ మేడ్చల్ కార్యదర్శి ఉమా మహేష్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీలో చేరినారు. వారికి స్వాగతం పలుకుతూ సభ్యత్వాన్ని ఇచ్చినారు. ఈ సందర్భంగా మహేష్ గారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులుగా గత పది సంవత్సరముల నుండి కార్మికుల సంఘంలో ఉండి కార్మికుల సమస్యల కోసం సిపిఐ కృషి చేయడం వల్ల వారికోసం నిత్యం నిస్వార్ధంగా, నిజాయితీగా పనిచేయడం వల్ల నేడు దుండిగల్ నివాసితులు సిపిఐ లో చేరారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాధరావు, శ్రీనివాసులు అతిథులుగా పాల్గొని చేరిన వారికి సభ్యత కార్డులు ఇచ్చి వారికి స్వాగతం పలకడం జరిగినది. సిపిఐ దుండిగల్ నాయకులు, స్వామి, మల్లేష్, వెంకటేష్, యాదగిరి, అన్సారి, రాజు, చిత్తారి, నరసయ్య, శంకర్, ఆంజనేయులు, పోచయ్య, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, మహేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## భైంసా లో రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సోదరులకుఇఫ్తార్ విందు ఏర్పాటు

**మహన్ న్యూస్ మార్చ్ 18. నిర్మల్ జిల్లా భైంసా డివిజనల్.భైంసా లో** పవిత్రమైన రంజాన్ మాసం పురస్కరించుకొని . భైంసా లోని నూర్ మస్జీద్ ప్రాంగణంలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన . ఇఫ్తార్ విందులో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే బోస్లె నారాయణ రావు పాటిల్ ముఖ్య అతిథిగా హాజరైనారు. రంజాన్ మాసం ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో భైంసా డివిజనల్ సబ్ కలెక్టర్ సాంకేత్ కుమార్. భైంసా మున్సిపాలిటీ చైర్మన్ తుమ్ముల దత్తాత్రి. వైస్ చైర్మన్ మీర్జా ఇద్రిస్ బైగ్. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ మాట్లాడుతూ మనుషుల మధ్య సోదరభావం మరియు మతాల మధ్య సామరస్యం తెలంగాణ సంస్కృతిలో భాగమని పేర్కొన్నారు. ఈ విలువలను ప్రతి ఒక్కరూ కలిసి కాపాడుకోవాలని ఆకాంక్షించారు. పవిత్రమైన ఈ రంజాన్ మాసంలో అల్లా దయతో ప్రజలందరూ ఆరోగ్యంగా సుఖసంతోషాలతో జీవించాలని ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు.పరమత సహనం. గంగాజమున తహజీబ్ వంటి సంస్కృతులను గౌరవించడం తెలంగాణ ప్రత్యేకత అని తెలిపారు. మైనారిటీ ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఇఫ్తార్ విందులో.మాజీ ఎంపీపీ రామచంద్రారెడ్డి. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చంద్రే. బైంసా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు షాహిద్ అలీ. మాజీ ఎంపిపి చంద్రకాంత్ యాదవ్. కౌన్సిలర్ అబ్బు షబ్బీర్. నాయకులు దేవిదాస్. పురం శెట్టి రవి కుమార్. మజీద్ సదర్ జబ్బార్. మైనారిటీ నాయకులు హాఫిజుల్లా జఫర్ అల్మస్. ముఖిత్. షైక్ నుమాన్ జూనెద్. మొసీన్. నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పలువురు పాల్గొన్నారు.




## రాత్రిపూట యాడ్లపై జరాభద్రం

**హైదరాబాద్ :** అమాయక ప్రజలను మోసం చేసేందుకు సైబర్ నేరగాళ్లు రకరకాల పన్నాగాలు పన్నుతున్నారు. టెక్నాలజీ పెరిగిన కొద్దీ అప్‌గ్రేడ్ అవుతూ.. సరికొత్త పద్ధతుల్లో మోసాలు చేస్తున్నారు. ఇక పెళ్లి కాని యువకులు, మహిళల బలహీనత ఉన్న వారే టార్గెట్‌గా ప్రస్తుతం సైబర్ కేటుగేళ్లు కొత్త కొత్త మార్గాల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. మహిళల పేరుతో వల వేసి.. దొరికిన కాడికి దోచుకుంటున్నారు. ఒంటరిగా ఉండే యువకులే లక్ష్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)సాయంతో మహిళలు మాట్లాడుతున్నట్లుగా వీడియోలు విడుదల చేసి.. పురుషులను బుట్టలో పడేసి డబ్బులు దండుకుంటున్నారు.

